# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాదు - 500 004

డా. వై. రెడ్డి శ్యామల
పరీక్షల నియంత్రణాధికారి

**నిబంధనలు - ఫీజుల వివరాలు**

ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలల/పాఠశాలల ద్వారా సర్టిఫికెట్/డిప్లొమా కోర్సు వార్షిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సూచనలు :

ఈ కింది సూచనలు జాగ్రత్తగా చదివి దరఖాస్తును పూరించాలి.

పరీక్ష ఫీజు వివరాలు :

| | సర్టిఫికెట్ | అటెండెన్స్ ఎగ్జంప్షన్ | డిప్లొమా | అటెండెన్స్ ఎగ్జంప్షన్ |
|---|---|---|---|---|
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ.750/- | రూ.-- | రూ.950/- | రూ.-- |
| ప్రయివేటు విద్యార్థులకు | రూ.750/- + | రూ.900/- | రూ.950/- + | రూ.900/- |
| అదనపు డిసిప్లేన్‌లో ఒక్కొక్క దానికి (అడిషనల్ డిసిప్లేన్) | | | | |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ.450/- | రూ.-- | రూ.550/- | రూ.-- |
| ప్రయివేటు విద్యార్థులకు | రూ.450/- | రూ.-- | రూ.550/- | రూ.-- |
| సిద్ధాంతం రెండు పేపర్లు లేదా ప్రాయోగికం రెండు పేపర్లు | రూ.-- | రూ.-- | రూ.550/- | రూ.-- |

ఫీజు ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరబాదు పేర హైదరాబాదులో చెల్లుబాటు అయ్యే విధంగా డి.డి.ని తీసుకొని పరీక్ష దరఖాస్తు ఫారంతో జతచేయాలి. అంధ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించనవసరం లేదు.

**పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలు :**

1. సాధారణ రుసుంతో — తేది 12.1.2015 నుండి 2.2.2015 వరకు
2. రూ.100/-లు ఆలస్యపు రుసుంతో — తేది 3.2.2015 నుండి 7.2.2015 వరకు
3. రూ.200/- లు ఆలస్యపు రుసుంతో — తేది 9.2.2015 నుండి 13.2.2015 వరకు
4. రూ.500/- లు ఆలస్యపు రుసుంతో — తేది 16.2.2015 నుండి 20.2.2015 వరకు
5. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు సంబంధిత కళాశాల/ పాఠశాల ప్రిన్సిపాల్ కు సమర్పించవలసిన చివరి తేది 20.2.2015.

**విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులు (పరిశీలన అనంతరం) పరీక్షల నియంత్రణాధికారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారికి తేది 25.2.2015 సా.5.00 గం.ల లోపల తప్పక పంపాలి. ఆ తర్వాత అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.**

సాధారణ సూచనలు :

1. దరఖాస్తులో పేర్కొన్న అన్ని వివరాలు అభ్యర్థుల స్వంత దస్తూరితో ఉండాలి, ఏమైనా తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే అందుకు పూర్తి బాధ్యత అభ్యర్థులే వహించవలసి ఉంటుంది. అడిషనల్ డిసిప్లేన్‌లో హాజరయ్యే వారు అటెండెన్స్ ఎగ్జంప్షన్ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు.
2. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు పరిశీలించబడవు. **తిరస్కరించబడిన దరఖాస్తులు మరియు పరీక్ష ఫీజు డి.డి. ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడవు.**
3. పరీక్షల్లో ఫెయిల్ అయిన రెగ్యులర్/ప్రయివేటు అభ్యర్థులు అంతకు ముందు పరీక్షకు హాజరై తీసుకున్న మార్కుల జాబితా జిరాక్స్ ప్రతి జతచేయాలి.
4. సర్టిఫికేట్ కోర్సు పాస్ అయిన తర్వాత డిప్లొమా కోర్సు పరీక్ష రాయడానికి రెండు సంవత్సరాల వ్యవధి ఉండాలి.
5. **ఇంప్రూవ్ మెంట్ పరీక్ష కేవలం సిద్ధాంతం పేపర్లకు మాత్రమే ఉంటుంది.**
6. పూర్తిచేసిన దరఖాస్తుల్ని తీసుకున్న కళాశాల/పాఠశాలలోనే సమర్పించాలి, అక్కడి నుంచే హాల్ టిక్కెట్లు పొందాలి.
7. సర్టిఫికేట్ కోర్సు పరీక్ష రాసే విద్యార్థులకు 2015 జూలై 1వ తేదీ నాటికి 14 సంవత్సరాల వయస్సు తప్పని సరిగా ఉండాలి.
8. పరీక్షలు 2015, మే నెలలో జరుగుతాయి. తేది, టైం-టేబుల్ విడిగా ప్రిన్సిపాల్స్ కు పంపడం జరుగుతుంది.
9. దరఖాస్తు మొదటి పేజీ పై భాగంలో రెగ్యులర్/బ్యాక్ లాగ్/ ఇంప్రూవ్ మెంట్ పరీక్షల్లో దేనికి హాజరయ్యేది స్పష్టంగా తెలపాలి.
10. **డిప్లొమా కోర్సు** : సిద్ధాంతం పేపర్-1, పేపర్-2 లో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు రాయవలసి ఉంటుంది. అలాగే ప్రాయోగికం (ప్రాక్టికల్ )లో కూడా ఏ పేపరు తప్పినా రెండు పేపర్లు పరీక్షలు రాయవలసి ఉంటుంది.
11. **సర్టిఫికెట్ కోర్సు** : సిద్ధాంతం, ప్రాయోగికంలో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు పరీక్ష రాయవలసి ఉంటుంది.
12. సిద్ధాంతం పరీక్షలకు సంబంధించి కనీసం ఐదుమంది, ప్రాయోగిక పరీక్షలకు సంబంధించి ప్రతి అంశంలో కనీసం ఐదు మంది అభ్యర్థులు లేకపోతే ఆయా కళాశాలల/పాఠశాలల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీప పరీక్షా కేంద్రం (విశ్వవిద్యాలయం కేటాయించిన)లో పరీక్ష రాయవలసి ఉంటుంది. సమీప కళాశాల/పాఠశాల రెండింటిలో తక్కువ అభ్యర్థులుంటే ఆ రెండు కళాశాల/పాఠశాలను కలిపి, ఒకే కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ తీసుకొనే రోజు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రం వివరాలు వారు దరఖాస్తు చేసుకున్న కళాశాల/పాఠశాల కార్యాలయంలో తెలుసుకోవచ్చు.
13. కర్ణాటక సంగీతం, మృదంగం, డోలు, కూచిపూడి నృత్యం, భరతనాట్యం, ఆంధ్రనాట్యం పరీక్షల్ని ఇంగ్లీషు లేదా తెలుగు భాషల్లో; కథక్ నృత్యం, తబల, సితార్, హిందూస్థానీ సంగీతం పరీక్షల్ని ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషల్లో మాత్రమే అభ్యర్థులు పరీక్షలు రాయడానికి అర్హులు.
14. దరఖాస్తు రుసుము రూ.50/లు చెల్లించవలసి ఉంటుంది.

పరీక్షల నియంత్రణాధికారి

**వయస్సు ధ్రువీకరణకు సంబంధించి పదవ తరగతి, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖ వారు ఇచ్చిన Birth Certificate మాత్రమే అనుమతించబడును. School Bonafide Certificates పెట్టిన దరఖాస్తులు (Reject) తిరస్కరించబడును.**